రెవెన్యూ డివిజన్ చేయాలని ఆందోళన

విశాలాంధ్ర- నర్సాపూర్ : సెప్టెంబర్ మెదక్ జిల్లా నర్సాపూర్‌ను రెవెన్యూడివిజన్ చెయలని నర్సాపూర్‌లోని అఖిలపక్షనాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు నర్సాపూర్‌లోవిలేకరులతో మాట్లాడుతూ అఖిలపక్షపార్టీలు యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అఖిలపక్షనాయకులు చినుమూల కిషన్‌రెడ్డి, మన్నే వీరేషం, లక్ష్మిబాయి, సుబాష్ చంద్రబోస్, అడ్వకేట్ జేఏసి శ్రీనివాస్, బియస్‌పి శాంతాకుమార్‌లు ఈ సంద ర్భంగా మాట్లాడుతూ నర్సాపూర్‌ను రెవెన్యూడివిజన్ చెసి 6మండలాలు కలిపి మెదక్ జిల్లాలో కలిపితే నర్సాపూర్ ప్రజలకు ఉపయోగకరమన్నారు.

QUANTUM BUILD-TECH LIMITED

CIN: L72200TG1998PLC030071

Regd. Office: 8-1-405/A/66, Dream Valley, Near O.U Colony, Shaikpet, Hyderabad- Telangana- 500 008, Tel. No.: 040 -23568766, Fax: 040-23568990, Email ID: info@quantumbuild.com, Website: www.quantumbuild.com

18వ వార్షిక సాధారణ సమావేశం నోటీసు

క్వాంటమ్ బిల్డ్-టెక్ లిమిటెడ్ 18వ వార్షిక సాధారణ సమావేశం ("ఏజీఎం") మంగళవారం, సెప్టెంబరు 27, 2016, ఉ|| 11.30 గం.లకు జూబ్లీహిల్స్, ఇంటర్నేషనల్ సెంటర్, రోడ్ నెం.14, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ నందు నిర్వహించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

2015-16 ఆర్థిక సంవత్సరం కంపెనీ వార్షిక నివేదికతో కలిసి సమావేశంలో నిర్వహించే వ్యాపార వివరాలతో పొందుపరచిన నోటీసు ఇమెయిల్-ఐడి నమోదు కాని సభ్యులు అలాగే వార్షిక నివేదిక భౌతిక కాపీ కోసం అభ్యర్థించిన సభ్యులందరికీ వారి నమోదిత చిరునామాలకు పంపడమైనది.

తమ ఇ-మెయిల్ చిరునామాలు నమోదుచేసుకున్న సభ్యులకు ఎలక్ట్రానికల్‌గా ఏజీఎం నోటీసు పంపడమైనది. వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ www.quantumbuild.com పై కూడా లభ్యమగును. భౌతికంగా వార్షిక నివేదిక కావాలనుకునే ఎవరైనా సభ్యులు కంపెనీని రాతపూర్వకంగా అభ్యర్థించిన యెడల ఏర్పాటు చేయబడుతుంది. వార్షిక నివేదిక అందని సభ్యులు వార్షిక నివేదిక నకలు కోసం కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసు వద్ద కంపెనీ సెక్రటరీకి అభ్యర్థన పంపుకోవాలి మరియు ఏజీఎంకు వ్యక్తిగతంగా లేదా ప్రతినిధి నియమించుట ద్వారా కూడా హాజరవ్వచ్చు.

కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91, నిబంధన 10తో చదివే కంపెనీల (నిర్వహణ మరియు పాలన) నిబంధనలు, 2014 మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ నియమాలు మరియు వెల్లడించిన ఆదేశాలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్‌కు అనుగుణంగా కంపెనీ సభ్యుల రిజిస్టరు మరియు వాటా బదిలీ పుస్తకాలు బుధవారం, సెప్టెంబరు 21, 2016 నుండి మంగళవారం, సెప్టెంబరు 27, 2016 (రెండు రోజులు కలిసి) వరకు మూసివేయబడునని కూడా నోటీసు ఇవ్వడమైనది.

సభ్యులకు ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించేందుకు లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క రెగ్యులేషన్ 44 మరియు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 108, సవరించబడిన విధంగా నిబంధన 20తో చదివే కంపెనీలు (నిర్వహణ మరియు పాలన) నిబంధనలు, 2014ను అనుసరించి కంపెనీ సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") తో ఒప్పందం కుదుర్చుకున్నది. వివరాలు ఈ కింది విధంగా : -

1. ఇ-ఓటింగ్ కొరకు సభ్యుల అర్హతను ధ్రువీకరించేందుకు సెప్టెంబరు 20, 2016ను కంపెనీ చివరి తేదీ (కట్-ఆఫ్) గా నిర్ణయించినది.
2. నోటీసు పంపిణీ అయిన తర్వాత వాటాలు కొనుగోలు చేసి కంపెనీ సభ్యులు అయిన టువంటి మరియు చివరి తేదీ నాటికి కంపెనీ వాటాదారుగా వాటాలు కలిగియున్న వారు తమ ఫోలియో నెం./డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి లను పేర్కొంటూ evoting@cdslindia.com కు అభ్యర్థన పంపి యూజర్ ఐడి మరియు పాస్వర్డ్ పొందవచ్చును. సభ్యులు ఇ-ఓటింగ్ కొరకు ఇప్పటికే సిడిఎస్ఎల్‌తో నమోదై ఉన్నట్లయితే ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్వర్డ్‌ను ఓటు వేసేందుకు ఉపయోగించవచ్చును.
3. ఇ-ఓటింగ్ సెప్టెంబరు 24, 2016 (ఉ.09.00 గం.లు) న ప్రారంభమై సెప్టెంబరు 26, 2016 (సా.05.00 గం.లు) న ముగుస్తుంది. ఈ కాలంలో సభ్యులు ఎలక్ట్రానికల్‌గా తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చును. ఆ పిమ్మట సిడిఎస్ఎల్ ద్వారా ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసేబుల్ చేయబడుతుంది.
4. ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయకుండా ఏజీఎం కు హాజరయ్యే సభ్యులు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసే సదుపాయం ఏర్పాటు చేయబడును.
5. ఇ-ఓటింగ్ మరియు పోలింగ్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు స్క్రూటినైజర్‌గా శ్రీ అజయ్ ఎస్ శ్రీవాస్తవ ప్రాక్టీసింగ్ సెక్రటరీ వారిని నియమించడమైనది.
6. ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా విచారణలు/ఫిర్యాదులు ఉన్నట్లయితే సభ్యులు ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూ) మరియు www.evotingindia.com లోని హెల్ప్ సెక్షన్ సెక్షన్ వద్ద అందుబాటులో ఉండే ఇ-ఓటింగ్ యూజర్ మ్యాన్యువల్‌ను చదువుకోవాలి. లేదా helpdesk.evoting@cdslindia.com ఇ-మెయిల్ చేయాలి.

తీర్మానాలపై ఫలితాలు కంపెనీ ఏజీఎం ముగిసిన 2 (రెండు) రోజులలో ప్రకటించబడతాయి. సభ్యుల సమాచారం కొరకు కంపెనీ ఏజీఎం స్క్రూటినైజర్ యొక్క నివేదిక తోపాటు వెల్లడించిన ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ **(http://www.quantumbuild.com)** మరియు **CDSL (https://www.evotingindia.com)** నందు ఉంచబడతాయి. మరియు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం తెలియజేయబడుతుంది.

For **Quantum Build-Tech Limited**
Sd/-
Guduru Satyanarayana
Managing Director
DIN: 02051710

Place : Hyderabad
Date :3rd September,2016

GAYATRI PROJECTS LIMITED

Regd.& Corp. Office: 6-3-1090, B-1, T.S.R. Towers, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500 082
Tel.: +91 40 2331 0330 / 4284 / 4296 Fax: +91 40 2339 8435
E mail: cs@gayatri.co.in Web: www.gayatri.co.in

CIN : L99999TG1989PLC057289

నోటీసు

కంపెనీ 27వ వార్షిక సాధారణ సమావేశం **బుధవారం, సెప్టెంబరు 28, 2016, మ|| 3.00 గం.లకు** కెఎల్ఎన్ ప్రసాద్ ఆడిటోరియం, ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఫెడరేషన్ హౌస్, 11-6-841, రెడ్‌హిల్స్, పి.బి. 14, హైదరాబాద్-500004 నందు నిర్వహించబడునని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సమావేశం నోటీసు మరియు మార్చి 31, 2016తో ముగిసిన సంవత్సరం కొరకు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల నివేదిక మరియు ఆడిటర్ల నివేదిక, లాభం & నష్టం యొక్క స్టేట్‌మెంట్, బ్యాలెన్స్‌షీట్‌తోపాటు వివరణాత్మక స్టేట్‌మెంట్‌ను తమ చిరునామాలు నమోదు చేసుకున్న కంపెనీ యొక్క సభ్యులందరికీ విడివిడిగా మెయిల్ చేయడమైనది. మరియు దీనియొక్క పంపిణీ సెప్టెంబరు 3, 2016 నాటికి పూర్తిచేయబడినది.

వార్షిక సమావేశం మరియు డివిడెండ్ కొరకు కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91 మరియు సెబీ (లిస్టింగ్ నియమాలు మరియు వెల్లడించిన ఆదేశాలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 42కి అనుగుణంగా కంపెనీ ఈక్విటీ వాటాల కొరకు 'సభ్యుల రిజిస్టరు మరియు వాటా బదిలీల పుస్తకాలు' సెప్టెంబరు 23, 2016 నుండి సెప్టెంబరు 28, 2016 (రెండు రోజులతో కలిసి) వరకు మూసివేయబడతాయి.

27వ వార్షిక సాధారణ సమావేశం నోటీసుతోపాటు వార్షిక నివేదికను కంపెనీ వెబ్‌సైట్ : **www.gayatri.co.in** మరియు కార్వీ వెబ్‌సైట్ **https://evoting.karvy.com** నుండి కూడా పొందవచ్చును. వార్షిక నివేదిక భౌతిక కాపీలను పొందగోరు వాటాదారులు కంప్లైయన్స్ ఆఫీసర్, బి2, 2వ అంతస్తు, టిఎస్ఆర్ టవర్స్, 6-3-11090, రాజ్‌భవన్ రోడ్, సోమాజీగుడా, హైదరాబాద్ - 500082నకు రాయాలి లేదా **cs@ gayatri.co.in** కు కానీ **einward.ris@karvy.com** కు కానీ ఇ-మెయిల్ పంపాలి.

సభ్యులకు ఇందుమూలంగా తెలియజేయునది : కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 108 యొక్క నిబంధనలు, నిబంధన 20తో చదివే కంపెనీల (నిర్వహణ మరియు పాలన) నిబంధనలు 2014, సెబీ (లిస్టింగ్ నియమాలు మరియు వెల్లడించిన ఆదేశాలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44 (1)& 44 (2) తో ఎం/ఎస్. గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 27వ వార్షిక సాధారణ సమావేశంలో ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటుహక్కు వినియోగించుకునే సదుపాయం సభ్యులకు ఏర్పాటు చేసినట్లు ఈ బిజినెస్ **karvy computershare Private Limited** సమకూర్చిన రిమోట్ ఇ-ఓటింగ్ సర్వీసుల ద్వారా నిర్వహించబడును. ఇ-ఓటింగ్ కొరకు సూచనలు ఏజీఎం నోటీసులో ఇవ్వడమైనది.

చట్టం మరియు నిబంధనలకు అనుగుణంగా అవసరమైన వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి :

1. ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటు వేసే అర్హతను నిర్ధారణ చేసేందుకు చివరి తేదీ (కట్ ఆఫ్) **బుధవారం, సెప్టెంబరు 21, 2016**, భౌతిక రూపం లేదా డీమెటీరియలైజ్డ్‌లో వాటాలు కలిగియున్న వాటాదారులందరికీ ఇ-ఓటింగ్ మూడు (3) రోజులు తెరిచి ఉండును. ఆదివారం సెప్టెంబరు 25, 2016 ఉ.9.00 గం.లకు ప్రారంభమై, మంగళవారం సెప్టెంబర్ 27, 2016 సా|| 5.00 గం.లకు ముగుస్తుంది. పేర్కొన్న తేదీ మరియు సమయాన్ని మించితే వాటాదారులు ఎలక్ట్రానికల్‌గా ఓటు వేసేందుకు అనుమతించబడరు. **karvy computershare Private Limited** ద్వారా ఓటింగ్ మాడ్యూల్ నిరుపయోగం చేయబడుతుంది.
2. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయని సభ్యులు ఏజీఎంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చును. కంపెనీ ఇందుకు సంబంధించి ఏజీఎం ప్రదేశం వద్ద బ్యాలెట్ పేపర్లను ఏర్పాటు చేస్తుంది.
3. రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న సభ్యులు సమావేశంలో పాల్గొనవచ్చు. కానీ సమావేశంలో మరోసారి ఓటు వేసేందుకు అనుమతించబడరు.
4. చివరి తేదీ నాటికి సభ్యుల రిజిస్టరులో లేదా డిపాసిటరీ ద్వారా నిర్వహించే బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టరులో పేరు నమోదైనవారు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం వినియోగించుకునేందుకు అలాగే ఏజీఎంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేసేందుకు అర్హులు. నోటీసు పంపిణీ అయిన తర్వాత వాటాలు కొనుగోలు చేసి సభ్యులయినవారు మరియు చివరి తేదీ నాటికి కంపెనీ వాటాదారుగా వాటాలు కలిగియున్న వ్యక్తులు తమ ఫోలియో నెం./డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి పేర్కొంటూ csmunmun@gayatri.co.in లేదా complia nce.gayatrisugars@gayatri.co.in లేదా helpdesk. evoting@cdslindia.com కు ఇ-మెయిల్ పంపి లాగిన్ ఐడి మరియు పాస్వర్డ్ పొందడం ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ చేయవచ్చు. అయితే అటువంటి వాటాదారు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు ఇప్పటికే **karvy computershare Private Limited** తో నమోదై ఉన్నట్లయితే ప్రస్తుతమున్న యూజర్ ఐడి మరియు పాస్వర్డ్‌ను ఓటు వేసేందుకు ఉపయోగించవచ్చును.
5. ఇ-ఓటింగ్ మరియు బ్యాలెట్ ప్రక్రియను న్యాయంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు స్క్రూటినైజర్‌గా శ్రీ. వై. కోటేశ్వరరావు, ప్రాక్టీసింగ్ సెక్రటరీ వారిని నియమించడమైనది.

ఇ-ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి ఏవైనా విచారణలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే, వాటాదారులు ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ (ఎఫ్ఏక్యూ) మరియు www. evoting.karvy.com లోని డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద అందుబాటులో ఉండే ఇ-ఓటింగ్ యూజర్ మ్యాన్యువల్‌ను చదువుకోవాలి. లేదా **karvy computershare Private Limited** , కార్వీ సెలినియం టవర్ నెం.బి, ప్లాట్‌నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ జిల్లా, నానక్‌రామ్‌గూడా, హైదరాబాద్-500 032 నందు శ్రీ కె.ఎస్.రెడ్డిని సంప్రదించాలి. ఇ-మెయిల్ : **einward.ris@karvy.com**

టెలిఫోన్ : 040-67162222 లేదా 1800-3454-001 (టోల్ ఫ్రీ). లేదా శ్రీమతి ఐ.వి. లక్ష్మీ, కంపెనీ సెక్రటరీ కమ్ కంప్లైయన్స్ ఆఫీసర్‌ను గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్, 6-3-1090, టిఎస్ఆర్ టవర్స్, రాజ్‌భవన్‌రోడ్, సోమాజీగుడా, హైదరాబాద్-500082 వద్ద సంప్రదించాలి లేదా **cs@gayatri.co.in/**, టెలిఫోన్ నెం.040-23314284 లో మమ్మల్ని సంప్రదించాలి.

ఇ-ఓటింగ్/బ్యాలెట్ ఓటింగ్ ఫలితాలు కంపెనీ ఏజీఎం తేదీన లేదా తర్వాత ప్రకటించబడతాయి. కంపెనీ ఏజీఎం స్క్రూటినైజర్ యొక్క నివేదిక తోపాటు వెల్లడించిన ఫలితాలు కంపెనీ వెబ్‌సైట్ **www.gayatri.co.in** నందు ఉంచబడతాయి. మరియు కంపెనీ లిస్ట్ అయి ఉన్న స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం ఇవ్వబడుతుంది.

By the Order of the Board
For Gayatri Projects Limited
Sd/-
(CS I. V. LAKSHMI)
Company Secretary &
Compliance Officer

Date : 04.09.2016
Place : Hyderabad

పూలు ధరలకు రెక్కలు

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: జంట నగరాలు, శివారు ప్రాంతాలలో పూల మాఫియా ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. పూలధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. పండగు వచ్చిందంటే చాలు పూలవ్యాపారుల ధోపిడి అంతా ఇంతా కాదు. వినాయక చవితికి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూజల సందర్భంగా పూలు, పండ్లు అధికంగా వినియోగిస్తారు. దీన్ని ఆసరాగా చేసుకుని రెట్టింపు ధరలతో పూలు, పండ్ల వ్యాపారులు అందినంత దండుకుంటున్నారు. మామూలు రోజుల్లో అంతమాత్రం ధరలు పలికే అన్ని రకాల పూలు పండగ సీజన్లు వస్తే చాలు ఆకాశానంటుతున్నాయి. ఇది ఏదో ఒక్క పండగకు అను కుంటే పొరపాటు అన్ని ప్రధాన పండగల సందర్భంగా చోటు చేసుకుంటున్నాయి. పండగల సమయంలో దళారులు మాఫి యా అవతారం ఎత్తుతూ పూల ధరలను ఇష్టం వచ్చినట్లు పెంచేస్తుండడంతో సామాన్యులు విలవిలలాడుతు న్నారు. దళారుల మాఫియా కార్యకలాపాలను అడ్డుకోవాల్సిన మార్కె టింగ్ విభాగం వారి అడుగులకు మడుగులొత్తుతూ చోద్యం చూస్తుండడంపై ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్రంగా దుయ్యబ డుతున్నారు. సోమవారం జరగనున్న గణేష్ చవితి సంద ర్భంగా పూల ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కిలో బంతి, చామంతి పూల ధరలు అయితే ఒకరంగా, వాటిని దండాలు గుచ్చితే అధిక రేటుగా అమ్మకాలు సాగిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం సాధారణ ధరలు అంటే 50 రూపాయల నుంచి 80 రూపాయల వరకు కిలో పూలు అన్ని రకాలవి మార్కెట్లో లభించగా ఆదివారం నుంచి ఉన్న పళంగా ధరలు పెరిగి పోయాయి. నిన్నటి ధరలు ఇవలా ఉండటం లేదు, ఇవాలిటి ధరలు రేపు ఉండటం లేదు. రోజుకొక ధర పూలకు పలుకుతున్నాయి.

ఇదే అదునుగా భావించి తొమ్మిది రోజుల పాటు పూల అమ్మకాలు అధికంగా ఉంటాయని గణేష్ మండపాల నిర్వాహకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని అమ్మకాలు సాగిస్తుండటంతో ప్రజలు, మండపాల నిర్వాహకులు వామ్మో ఇవేం పూల ధరలు ఇంతగా పెరిగాయా అంటూ నిబ్బర పోతున్నారు. కొంత మంది అయితే పూల వ్యాపారులు చుక్కలు చూపెడుతున్నారంటూ వాపోతున్నారు. చామంతి పూల ధరలు కిలోకు 250 రూపాయల నుంచి 350 వరకు, టైగర్ గులాబి 150 నుంచి 250 వరకు పలుకుతుండగా క్రోటన్స్ పూల ధరలు 150 నుంచి 250 రూపాయల వరకు పలుకుతున్నాయి. బంతి పూల ధరలు వంద రూపాయల వరకు వున్నాయి. పట్టుమని పది రూపాయల ధర కూడా పలకని గడ్డి చామంతి పూల ధరలు వంద రూపాయల వరకు పలుకుతున్నాయి. ఎర్ర గులాబి పూలు కూడా కిలో 250 రూపాయల వరకు వున్నాయంటే మార్కెట్లో పరిస్థితి ఎంత తీవ్రంగా వుందో ఊహించుకోవచ్చు. మార్కెట్లో పూల ధరలు ఉన్న పళంగా పెరగడానికి దళారులే కారణమని బహిరంగం గానే తెలిసినా మార్కెటింగ్ విభాగం అధికారులు ఏమీ చేయలేక పోతున్నారు.

ఈ దళారులు ముందుగానే పూల సాగు చేసే రైతుల వద్ద తోటలను కొంటారు. ఆనక వారికి సాధారణ ధరలు చెల్లించి మార్కెట్లో తాము మాత్రం భారీగా లాభాలు పొందుతున్నారు. పండగల సమయంలో పూల ధరలు ఇంత భారీగా పెరిగినా పూల సాగు రైతులకు ఒరిగేదేమీ లేదని చెప్పాలి. దళారులు ముందుగానే తోటలను కొనడంతో వారికి పండగల సమయంలోనూ అదనంగా నయాపైస లాభం కూడా అందడం లేదు. దళారులు ఒక ముఠాగా మారి పండ గల సమయంలో పూల ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్న వైనంపై మార్కెట్‌కు వస్తున్న సామాన్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో ని గుడిమల్కాపూర్‌లో గల పూల మార్కెట్, కొత్తపేట్‌లో గల పూల మార్కెట్‌లోనూ పూల ధరలు సామాన్యులకు ఏ మాత్రం అందుబాటులో లేక పోవడం గమనార్హం. ఈ పూల మాఫియాపై సర్కారు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఏఐటీయుసీని విమర్శిస్తే సరైన గుణపాఠం తప్పదు..

కార్యదర్శి రంగయ్య

విశాలాంధ్ర- ఇల్లెందుటౌన్ : 21 ఇంక్లైన్ సొసైటీలో జరిగిన కుంభకోణాన్ని దృష్టిలో పెట్టు కోని ఏఐటీయుసీని విమర్శిస్తే కార్మికులే సరైన గుణపాఠం చేప్పుతారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి రంగయ్య హెచ్చరించారు. ఆదివారం స్థానిక సిహెచ్‌పి మైన్‌లో జరిగిన పిట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సొసైటీ అవినీతి వలన నష్టపోయిన కార్మికులు, డిపాజిటర్లకు న్యాయం చేయాలని యాజమాన్యంతో పోరాడింది ఏఐటి యుసేనన్నారు. కార్మికుల సమస్యలపై పోరాడేది కేవలం తమ యూనియన్‌అని కార్మికులు ఆలోచించి ఇల్లెందుతో పాటు గుర్తింపు సంఘంగా ఏఐటీయుసీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సారయ్య, రాజేశ్వరరావు, రాజారాం, కోమరయ్య, కోటేశ్వరరావు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు అప్పుల పాలు

- అభివృద్ధి ప్రాజెక్టులు రూపొందింది కాంగ్రెస్‌తోనే..
- టీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని విమర్శ
- కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్

ఇల్లెందు విశాలాంధ్ర టౌన్ : అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరింసుతున్న విధానాల వలన రాష్ట్ర ప్రజలు అప్పుల పాలు కావటం ఖాయమని,అభివృద్ధి ప్రాజెక్టులు రూపోందించిది కాంగ్రెస్ పార్టీఐ అని,టిఆర్‌యస్ ఇంటి పార్టీ అని కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైయస్ఆర్ ఉన్నప్పుడు రైతులకు ఉచితంగా 7గంటలు కరెంట్ ఇవ్వడం జరిగిందని,రైతులకు రూ.30 వేల కోట్లు రుణామాఫి చేసిన ఘనంత కాంగ్రెస్ పార్టీదేన న్నారు. అందే విధంగా 2006 పోడు భూముల చట్టం ప్రకారం 2009లో ఒకే రోజు 3లక్షల మందికి పోడు భూముల పట్టాలు సైతం ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్టీ, ఎస్‌సీ సబ్‌ప్లాన్, జాతీయ రహాదారులు, మోడల్ స్కూల్స్, కేంద్ర విద్యాలయాలు, నవోదయ పాఠశాలలు, రైతులకు సబ్సిడి మహిళలలకు 35శాతం రిజర్వేషన్, ఎస్‌టి, ఎస్‌సీ లకు 50 యూనిట్ల ఉంచిత విద్యుత్, మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్‌లతో పాటు మరేన్నో సంక్షేమ పధకా లను రూపోందించింది కాంగ్రెస్ పార్టీనేనన్నారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఇల్లెందు-గుండాల, పాఖల- భద్రాచలం బయ్యారం ఉక్కు పరిశ్రమ, భద్రాచలం నూతన బ్రిడ్జి కోరకు కృషి చేసి మంజూరి చేయించానన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బోకర్ మాటలు మాట్లాడుతుందని అధికారంలోకి వచ్చి 2సం..లు పూర్తి కావస్తున్న అభివృద్ది మాత్రం ఎక్కడ వేసిన గోంగలి అన్న చందంగా మారింద న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మైనార్టి రిజర్వేషన్, ఇంటింటికో ఉద్యోగం,రైతులకు రుణామాఫి, డబుల్ బెడ్ రూమ్, కేజీ టు ఫీజీ ఉచిత విద్య ఇంత వరకు ముందుకు సాగలేదన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది కేవలం ప్రాజెక్టుల రిడిజైన్‌ల పేరుతో కోట్లాది రూపాయల ప్రజ ధనాన్ని దండుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో తుమ్మల నాగేశ్వరరావు, తలసానీ శ్రీనివాస్ యాదవ్, కడియం శ్రీహరీలు పాల్గోన్నారా అని ప్రశ్నించారు. ఉద్యమానికి వ్యతిరేకంగా వ్యవహరించిన వారికి మంత్రి పదవులను కట్టబెటారన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యస్‌కె.జానీ నాయకులు దళ్‌సింగ్ నాయక్, కటకం ధయకర్, అజాం, అక్తర్, ఖదీర్, దన్‌రాజ్, రమేష్, హమీద్, నవీన్,అనుబాబులు పాల్గోన్నారు.

రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా

గుగులోతు నియామకం



విశాలాంధ్ర - కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా గుగులోతు కృష్ణను నియమిస్తూ తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉత ్తర్వులు జారీచేశారు. కొత్తగూడెం నియోజ కవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన కృష్ణకు రాష్ట్ర స్థాయి పదవీ రావడం పట్ల దేశం పార్టీ శ్రేణుల్లో హర్షా తిరేకాలు వ్యక్తమవుతో న్నాయి. దివంగత మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో ఆయన అలుపెరగని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మన్ననలు పొందారు. కోనేరుకు అనుంగ శిష్యులుగా ఉన్న కృష్ణ దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కోనేరు సత్య నారా యణ (చిన్ని) అడుగు జాడల్లో పార్టీని బలోపేతం చేయ డంలో ముఖ్య పాత్ర పోషి స్తున్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో మంచి సన్ని హిత సంబంధాలు కలిగి ఆ నాయ కుల సూచనల మేరకు పార్టీ కార్య క్రమాలు నిర్వ హించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు.తెలుగు యువత కార్యదర్శిగా నియ మితులైన కృష్ణ జిల్లా పార్టీ అధ్య క్షులు తుళ్లూరి బ్రహ్మయ్య, నియో జకవర్గ ఇన్‌చార్జీ కోనేరు చిన్ని, నియోజకవర్గ నాయకులు కోనేరు పూర్ణచందర్‌రావు, కంచర్ల గోపాలకృష్ణ, మున్సి పల్ వైస్ చైర్మన్ రావి రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: వినాయక చవితి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజానీకానికి రాష్ట్ర గవర్నర్ ఇఎస్ఎల్.నరసింహన్, ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క విజయంలోనూ అవాంతరాలు తొలగిపోయేందుకు గణేషున్ని ప్రార్థించడం అనవాయితీ అని గవర్నర్ పేర్కొన గా, వినాయకచవితి ప్రజలందరికీ శుభం చేకూరుస్తుందన్న ఆశాభావాన్ని ఇరు వురు ముఖ్యమంత్రులు వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలందరూ శుభసంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజలందరికీ ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి నిమ్మ కాయల చినరాజప్ప శుభాకాంక్షలు తెలిపారు. పేదరికం లేని, ఆర్థిక అసమానతలు లేని సమాజంతో అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కరువు కాటకాలు తొలగిపోయి ప్రజలంతా సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు.

జనగామ జిల్లా ఆకాంక్షను

ప్రభుత్వం పట్టించుకోవాలి : కోదండరాం

విశాలాంధ్ర-జనగామ: జనగామ జిల్లా ఆకాంక్ష ను ప్రభుత్వం పట్టించుకోవాలని తెలంగాణ జేఏసి చైర్మన్ ప్రొ|| కోదండరాం కోరారు. ఆదివారం స్థానిక జూబ్లీ గార్డెన్‌లో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో 'జనగామ జిల్లా ఏర్పాటు-చారిత్రక ఆవశ్యకత' అనే అంశంపై ఏర్పాటు చేసిన సద స్సుకు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాల ఏర్పాటు ప్రజాస్వామిక పద్ధతిలో సాగాలన్నారు. ప్రజల మద్దతుతో చట్ట ప్రకారం జరుగాలని కోరారు.

పరిపాలన సౌలభ్యం ఒక్కటే చూసు కుంటే సరిపోదని, ప్రతి ప్రాంతానికి అస్తిత్వం ఉంటుందని, దానిని కూడా పరిగణలోనికి తీసు కోవాలన్నారు. జనగామ ప్రాంతం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రమైన ప్రాంతమన్నారు. దీంతో ఈ ప్రాంతంలో బలమైన అస్తిత్వం రూపొందుకుందన్నారు. చుట్టు ప్రక్కల పలు గ్రామాలు జనగామతో అను బంధం ఏర్పర్చుకున్నాయని చెప్పుకొచ్చారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పటుకావాలని కోరుకుంటు న్నారని అన్నారు. యాదాద్రి జిల్లాకు తాను వ్యతి రేఖిని కాదని, ఆలేరు, భువనగిరి ప్రాంతాలు నల్గొండకు దూరంగా ఉన్నాయని, అవి అభివృద్ధి చెందాలంటే జిల్లా ఏర్పాటు కావాల్సిందేన న్నారు. అడిగిన జనగామను కాకుండా అడుగని హన్మకొండను జిల్లాగా ఎందుకు ముసాయి దాలో చేర్చారని అన్నారు. జిల్లాల ఏర్పాటు ప్రక్రియకు ముందు కమీషన్ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయం సేకరించి కలెక్టర్లు, ప్రజా ప్రతినిధుల అభిప్రాయంతో నూతన జిల్లాల ప్రకటన చేస్తే ప్రస్తుత గందరగోళ పరిస్థితి నెలకొనేది కాదన్నారు. ఆదివాసి ప్రాంతాలను ప్రత్యేక జిల్లాలుగా రెవెన్యూ డివిజన్‌లుగా ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాల ఏర్పాటు సంపూర్ణంగా ప్రజాభిష్టం మేరకే జరగాలని ఆయన అన్నారు. వీక్షణం ఎడిటర్ ఎన్.వేణు గోపాల్ మాట్లాడుతూ చరిత్ర అవసరం లేకుండా విభజన ప్రక్రియ చేపట్టరాదన్నారు. విభజనలో ప్రజల ఆకాంక్ష, సంస్కృతి, అభ్యంతరం సంబంధం లేకుండా విభజన చేస్తున్నారన్నారు.

నేడు కొమరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) వ్యవస్థాపక సభ్యులు, కార్మికుల హక్కుల సాధన కోసం అహ ర్నిశలు కృషిచేసిన దివంగత మనుబోతుల కొమ రయ్య సోమవారం జరగనున్న 20వ వర్ధంతి కార్యక్రమంలో కార్మికులు, సీపీఐ, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయుసీ కార్పొరేట్, ఏరియా కార్యదర్శులు వంగా వెంకట్, కూసన వీరభద్రయ్యలు పిలుపునిచ్చారు. ఆది వారం ఇక్కడి శేషగిరి భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లా డారు. బీఐఎఫ్ఐఆర్‌లోకి వెళ్లిన ప్రభుత్వ రంగ సంస్థయిన సింగరేణిని ఇతర కార్మిక సంఘాలు, కార్మికుల సహకారంతో బొగ్గు అధికోత్పత్తి సాధించి కాపాడిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. కాగా, ఈ నెల 5తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఉన్న కొమరయ్య ప్రాంగ ణంలో వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని, కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. కొమరయ్య ఆశయాలను సాధించేందుకు కార్మికులు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు.

పెరల్స్ ఖతాదారులూ.. ఆందోళన వద్దు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : పీఏసీఎల్ లిమిటెడ్ (పెరల్స్) కంపె నీలో పెట్టుబడులుపెట్టిన ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఖాతాదారులు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, పూర్తి స్థాయి చెల్లింపులు జరిగే వరకు అసోసియేషన్ పోరాడుతుందని పీఏసీఎల్ ఫీల్డ్ అసోసియేట్స్ అండ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసి యేషన్ కార్యదర్శి పిన్నెబోయిన సుబ్బారావు తెలి పారు. గుంటూరులోని ఒక హోటల్‌లో ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ళుగా సమస్య కోర్టులో ఉన్నందున ఖాతాదారులు, ఫీల్డ్ సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కంపెనీకి రూ.1.85 లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నట్లు, దేశ వ్యాప్తంగా 5 కోట్ల మంది ఖాతాదారులకు రూ.49 వేల కోట్లు చెల్లించాలని సీబీఐ విచారణలో తేలిందన్నారు.

సంస్థ ఆస్తులను అమ్మి ఖాతా దారులకు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆరు నెలల క్రితం ఏర్పడిన లోధా కమిటీ 192 జిల్లాలోని ఆస్తులను వేలం వేస్తున్నప్పటికీ ఖాతాదారులకు చెల్లింపుల లో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెల్లింపులకు సంబంధించి కమిటీ స్పష్టమైన ప్రకటన చేస్తే ఖాతాదారుల్లో నెలకొన్న భయాందోళనలు తొలగి పోతాయ న్నారు. ఫీల్డ్ సిబ్బంది రక్షణ కోరుతూ త్వరలో 10 వేల మందితో ర్యాలీ నిర్వహించబోతున్నామన్నారు. సమస్య తీవ్రతను రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కరించమని కోరాలని అసోసి యేషన్ నిర్ణయించినట్లు చెప్పారు. అసోసి యేషన్ తరపున సుప్రీంకోర్టు లాయర్ ద్వారా ఖాతాదా రులకు చెల్లింపులపై శక్తివంచన లేకుండా పోరాడుతా మన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పేరం మాల్యాద్రిరెడ్డి, సంయుక్త కార్య దర్శి వల్లాపురపు హృదయరాజు, సభ్యుడు తాడిశెట్టి కొండలరావు పాల్గొన్నారు.

లాభాల బాటలో వరంగల్ అర్బన్ బ్యాంకు : ప్రదీప్ రావు

విశాలాంధ్ర - వరంగల్ టౌన్ :కార్పొరేట్ వాణి జ్య బ్యాంకులకు ధీటుగా వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు సేవలంది స్తూ లాభాల బాటలో పయనిస్తున్నదని వరం గల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్ర బెల్లి ప్రదీప్‌రావు తెలిపారు. ఆదివారం వరంగల్ స్వర్ణప్యాలెస్‌లో జరిగిన బ్యాంకు 20వ మహాజన సభ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.బ్యాంకు సేవలను విస్తరింప చేయా లనే సంకల్పంతో వరంగల్‌తో పాటు కాశిబుగ్గ, హన్మకొండ, నయీంనగర్, ఎన్‌జిఓస్ కాలనీ, పరకాలలలో బ్రాంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని, రానున్న రోజులలో నల్గొండ, కరీం నగర్, మెదక్, ఖమ్మం జిల్లాలకు సేవలను విస్తరించునున్నట్లు తెలిపారు. ఖాతా దారులకు మెరుగైన సేవలతో పాటు సాంకేతిక పరిజ్ఞా నంతో కూడి ఆన్‌లైన్, ఎస్ఎంఎస్, ఏటిఎం, సిటిఎస్ తదితర సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కాశి బుగ్గలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, సహ కార వ్యవస్థ బలోపేతం అయినప్పుడే బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దు కుంటుందనే సదా శయంతో ముందుకు సాగుతు న్నట్లు చెప్పారు. వరంగల్ అర్బన్ బ్యాంకు గత మార్చి నెలాఖరు నాటికి అర్బన్ బ్యాంకు రూ.82.75కోట్ల డిపా జిట్ల సేకరణతో, రూ.51.40 కోట్ల రుణాల మంజూరితో మొత్తం రూ.134కోట్ల బిజినెస్ టర్నోవర్ కలిగి ఉన్నదని తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ.72.08 లక్షల లాభాలను అర్జించి వాటాదా రులకు 15శాతం డివిడెండ్ డిక్లెర్ చేయడం జరిగిందని తెలిపారు.బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 2.92శాతంగా, నికర నిరర్థక ఆస్తులు 1.65శాతంగా ఉన్నట్లు, అవి బ్యాంకు పనితీరుకు నిదర్శనమని చెప్పారు. ప్రధాన పరిపాలన కార్యాలయం ఏర్పాటు,కాశిబుగ్గ, ఎన్‌జిఓస్ కాలనీ శాఖల ఏర్పాటుతో పాటు 4 ఏటిఎంలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని చెప్పారు. సహకార అధికారి,గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ అర్బన్ బ్యాంకులలోనే అత్యధిక డివిడెండ్ ఇస్తున్న బ్యాంకుగా అర్బన్ బ్యాంకు నిలువడం హర్షనీయమన్నారు. బకాయిల వసూలు పట్ల బ్యాంకు అధికారులు అప్రమ త్తతతో వ్యవహరించాలన్నారు.

సకల జనుల సమ్మె లీవుల డబ్బులు చెల్లించాలి

విశాలాంధ్ర- యైటింక్లయిన్‌కాలనీ : 35 రోజుల సమ్మెకాలం లీవుల డబ్బులు ఆగస్ట్ నెల జీతంతో చెల్లిస్తామని టీబీజీకేఎస్ సంఘం మాయమాటలు చెప్పి కార్మికులను నమ్మించి మోసం చేసిందని, అలాగే రిటైర్డ్ ఐన కార్మికులకు సైతం సమ్మె వేతనాలు చెల్లిస్తామని చెప్పి ఇప్పటి వరకు చెల్లించలేదని ఏఐటీయుసీ నాయకులు ఎల్.ప్రకాశ్, బి.శ్యాంసన్, బి.అన్నారావు, బి.వెంకట్రావు, కొండ్ర సత్యనారాయణలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీబీజీకేఎస్ సంఘం అగ్రనాయకులు పోటీపడి కార్మికులను మభ్యపెట్టి రేపు జరగబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపుపై ఉన్న ఆరాటం కార్మికులకు రావాల్సిన సమ్మె డబ్బులపై గానీ, ఇతరత్రా సమస్యలపై గానీ లేదని విమర్శించారు. 2015-16 ఆర్థిక సంవత్స రానికి సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించకుండా, కార్మికులకు చెల్లించాల్సిన శాతాన్ని తెలపకుండా ఉండటంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా యాజ మాన్యం స్పందించి సకల జనుల వేతనాలతో పాటు లాభాల వాటాను ప్రకటించి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐటీయుసీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

ఉద్యమంలో పాల్గొన్న రిటైర్డ్ కార్మికులకు

సకల జనుల సమ్మె వేతనాలు వర్తించవా?

విశాలాంధ్ర-యైటింక్లయిన్‌కాలనీ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచి చివరి వరకు పోరాడిన సకల జనుల సమ్మె వేతనాలు వర్తించవా అని రిటైర్డ్ కార్మికులు ప్రశ్నించారు. 2011లో జరిగిన సమ్మెలో 35 రోజులు పాల్గొన్న కార్మికులు 2012లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలుపొందిన టిబిజికెఎస్‌కు ప్రతీ కార్మికుడు నెలకు రూ.20 సభ్యత్వం చెల్లించారని రిటైర్డ్ కార్మికులు కొండ్ర సత్యనారాయణ, కాయితం నర్సయ్య, ఆర్.పోషమల్లు, మంద కొమురయ్య, బైరి లక్ష్మినారాయణ, జమ్ముల రాములు, కె.తిరుపతయ్య, బండారి విజయ్‌కుమార్, కోట మల్లయ్య, బాలయ్య, రాయమల్లు తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రం ఏర్పడితే సకల జనుల వేతనాలు వడ్డీతో సహా చెల్లించి కార్మికుల కాళ్లు కడిగి రుణం తీర్చుకుంటామన్న కేసీఆర్ ఆలస్యంగానైనా వేతనాలు చెల్లించేందుకు ఆదేశాలు జారీచేయటం సంతోషదాయకమైనప్పటికీ ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు ఎప్పుడు చెల్లిస్తారో తెలియ జేయకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమ సమ్మెలో పాల్గొన్న కార్మికులు ఆర్జీ2 డివిజన్‌లో దాదాపు వెయ్యికి పైగా పదవీ విరమణ పొందా రన్నారు. సర్వీసులో ఉన్నవారికి ఆగస్ట్ 3న వేతనాలు చెల్లించారని, మరికొందరికి 17న చెల్లించారని, రిటైర్డ్ కార్మికులకు 30న చెల్లించడం జరుగుతుందని సింగరేణి యాజమాన్యం, గుర్తింపు సంఘం చెప్పినప్పటికీ ఇప్పటి వరకు రిటైర్డ్ కార్మికుల వేతనాల ఊసే లేదన్నారు. 40 ఏళ్ల పాటు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తిని సాధిస్తూ సంస్థను కాపాడుకు వస్తున్న కార్మికులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కష్టాలు పోతాయనుకుని ఉద్యమంలో అగ్రభాగాన నిలిచిన పాపానికి సకల జనుల సమ్మె వేతనాలు చెల్లించటంలో జాప్యం చేస్తున్నారని రిటైర్డ్ కార్మికులు వాపోతున్నారు. దీనిపై గుర్తింపు సంఘం స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు.